**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ.**

**సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య92/2015.**

**తీర్పు:**

(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

VII అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి (ఫ్రాస్ట్ ట్రాక్ కోర్టు), విజయవాడ, కృష్ణా జిల్లా వారు ఐ.ఎ.సంఖ్య.130/2008లోని ఓ.ఎస్.సంఖ్య.32/2008 కేసులో తేది.17-09-2012 నాడు జారీ చేసిన ఉత్తర్వు మరియు డిక్రీ వలన వ్యధ చెందిన సూట్ లోని అప్పీలుదారుడు/వాది ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీల్ను దాఖలు చేసెను. జిల్లా జడ్జి గారు వాది దాఖలు చేసిన సి.పి.సి.లోని ఆర్డర్ XXXIX, నిబంధనలు 1 మరియు 2 క్రింద వేసిన దరఖాస్తును కొట్టివేసిరి. అట్టి దరఖాస్తులో అప్పీలుదారు తాత్కాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వులు జారీచేయాలని ప్రతివాదులు పిటిషన్ షెడ్యూలు ఆస్తిని ఇతరులకు ఎన్నటికీ అన్యాక్రాంతము చేయకుండా నిరోధించవలెనని మనవి చేసెను.

2. ఓ.ఎస్.సంఖ్య. 32/2008 కేసులో అప్పీలుదారు వాది గానూ, ప్రతివాదులు-ప్రతివాదులు గానూ ఉన్నారు.అనుకూలత కొరకు కక్షిదారులు దిగువ కోర్టులో చూపిన వరుస క్రమములోనే, ఈ అప్పీలులోనూ సూచించడం జరిగింది.

3. వాది చనిపోయిన మొదటి ప్రతివాది యొక్క కుమారుడు. ప్రతివాదులుగా 2 నుండి 4 వరకు చూపబడిన వారు అతని సోదరీమణులు, 5వ ప్రతివాది యొక్క తమ్ముడు, వీరంతా చనిపోయిన

మొదటి ప్రతివాదికి అతని చనిపోయిన మొదటి భార్య దమయంతి ద్వారా జన్మించిన సంతానము. అతని మొదటి భార్య దమయంతి 1996వ సంవత్సరములో చనిపోయెను.6వ ప్రతివాది, వాది యొక్క సవతి తల్లి, మరియు చనిపోయిన మొదటి ప్రతివాది యొక్క రెండవ భార్య. ప్రతివాదులు 7 నుండి 9 అను వారలు, 6వ ప్రతివాది యొక్క పిల్లలు.చనిపోయిన మొదటి ప్రతివాది, 6వ ప్రతివాదితో కుమ్మక్కైనందున, 6వ ప్రతివాది దావా షెడ్యూల్ ఆస్తిని వేరే వాళ్ళకు అన్యంక్రాంతము చేయాలని ప్రయత్నించగా, వాది, పైన చెప్పిన విభజన సూట్ ను దాఖలు చేసి దావా షెడ్యూలు ఆస్తిని మూడు సమాన భాగములుగా విభజించుటకును, దానిలో ఒక వంతును తనకు ఇవ్వవలసినదిగా కోరెను. సూట్ విచారణ కొరకు ఉండగా, అతడు ఐ.ఎ.సంఖ్య.130/2008 ను కూడా దాఖలు చేసి, తాత్కాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వు ఇవ్వాలని, ప్రతివాదులు పిటిషన్ షెడ్యూలు ఆస్తిని ఇతరులకు ఎన్నటికీ అన్యాక్రాంతము చేయకుండా నిరోధించవలెనని మనవి చేసెను.దిగువ కోర్టు వారు తేది.17-09-2012 నాడు వివాదాస్పద ఉత్తర్వు మరియు డిక్రీ ద్వారా అట్టి దరఖాస్తును కొట్టివేసెను. అందువలన వ్యథ చెందిన వాది, ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

4. ఈ కోర్టు తాత్కాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వును ముందుగానే, తేది.17-04-2013.న జారీ చేసి అట్టి ఉత్తర్వును నేటికీ కొనసాగించెను. కేసు విచారణకు వచ్చినపుడు, సూట్ లో పరిశోధన పూర్తి అయినదని, వాదనలు కూడా ముగిసినవని, కేసును తీర్పు కొరకు నిలిపి ఉంచిరని, కక్షిదారుల తరపు న్యాయవాదులు, ఈ కోర్టు వాది దృష్టికి తీసుకొనివచ్చిరి.అయిననూ, ఈ కోర్టులో కేసు పరిష్కారము కొరకు ఉన్నందున, తిరిగి కేసును ప్రారంభించి పెండింగ్ లో ఉంచిరి.

5. పైన చెప్పబడిన సంగతులు దృష్ట్యా ఈ కేసులోని యోగ్యతను ఈ దశలో పరిశీలించే అవసరము లేదు.అందువలన ఈ కోర్టు తేది.17-04-2013 నాడు జారీ చేసిన తాత్కాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకొని మరియు సూట్ లో పరిశోధన పూర్తి అయిన సంగతి, వాదనలు కూడా

పూర్తయిన దృష్ట్యా మేము అప్పీలును పరిష్కరించుట సముచితమని తలంచితిమి.అందువలన, దిగువ కోర్టు వారు త్వరితగతిని సూట్ ను పరిష్కరించాలని ఆదేశించు చున్నాము.

6. ఆ ప్రకారముగా, ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీల్ పరిష్కరింపబడెను. VII అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి (ఎఫ్ టిసి) విజయవాడ వారికి, సూట్ ను మాత్రము ఈ తీర్పు నకలు అందిన తేది నుండి ఒక నెల రోజుల వ్యవధి లోపు పరిష్కరించాలని ఆదేశము ఇవ్వబడెను .ఈ కోర్టు తేది .17-04-2013నాడు జారీ చేసిన తాత్కాలిక నిషేధాజ్ఞ , సూట్ పరిష్కారము జరిగే వరకు , కొనసాగును, ఆక్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి శ్రీ . ఎ. శంకర్ నారాయణ

తేదీ.05.06.2015.